# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 02 మే, 2024, పేజీలు 08


## పోలింగ్ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**మంచిర్యాల ప్రతినిధి,మే01, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్లో పాల్గొనే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యచరణపై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు, క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్పు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని తెలిపారు. లోక్సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ రోజున పూర్తి స్థాయిలో ఓటింగ్ జరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

తరువాయి...6 లో

## ఎన్నికలలో పిఓ, ఏపీఓల పాత్ర ఎంతో కీలకం

### - జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

- మాక్ పోల్, పిఓ డైరీ,7ఏ, 7సి, బుక్ లెట్ సరిగా నింపాలి.
- తప్పులు లేకుండా ఫారంలు నింపాలి - పోలింగ్ రోజు ఉదయం 5.30 మాక్ పోలింగ్ మొదలు పెట్టాలి,ఎజెంట్స్ రాకుంటే 15 నిముషాలు వేచిచూసి ఉదయం 5 - 45 గంటలకు ప్రారంభించాలి

**ఆదిలాబాద్ ,మే 01, సూర్య మేజర్ న్యూస్,**

ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.బుదవారం పార్లమెంట్ నియోజకవర్గం పిఓ, ఏపిఓ లకు స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో అయన పాల్గొని శిక్షణ తీరును పరిశీలించారు. తరువాయి2లో



## ఈవీఎం గోదాంను పరిశీలించిన

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి మే 1 సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రములోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదాంను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల కొరకు వంద చొప్పున బ్యాలెటింగ్ యూనిట్లు, కంట్రోలింగ్ యూనిట్లు, వీవీప్యాట్ అవసరం ఉన్నందున గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను మొదటి విడత పరిశీలన కార్యక్రమం పూర్తిచేసి పార్లమెంటు ఎన్నికలలో ఉపయోగిస్తమని తెలిపారు. గోదాంలో ఉ న్న సీసీటీవీల పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరిండెంటు మధుకర్,నాయబ్ తహశీల్దార్ జితేందర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



### ముగిసిన కాసరవేణ రవి

## 33 ఏళ్ల విప్లవ ప్రస్థానం

- అబూజుమడ్లో జరిగిన ఎన్కౌంటర్లో రవి మృతి
- బెల్లంపల్లి పట్టణాన్ని అలుముకున్న విషాదం



**బెల్లంపల్లి, మే 1, సూర్య మేజర్ న్యూస్:**

ఛత్తీస్ గఢ్ – మహారాష్ట్ర రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో గల ఆబూజ్ మడ్ అడవుల్లో పోలీసు పారా మిలటరీ బలగాలతో జరిగిన ఎన్కౌంటర్లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తికి చెందిన సీనియర్ మావోయిస్ట్ నాయకుడు కాసరవేణి రవి అలియాస్ అశోక్ అలియాస్ విజయ్ మృతి చెందినట్లు వార్త ఛానల్లలో కథనాలు ప్రచారం కావడంతో ఒక్కసారిగా సింగరేణి కోల్ బెల్టు ప్రధాన పట్టణం విప్లవ కారుల పురిటిగడ్డ బెల్లంపల్లి ఉలిక్కి పడింది. రవి ఎన్ కౌంటర్ ఘటన సింగరేణి బొగ్గు బావులను కుదిపి వేసింది. సింగరేణి కర్మికుడు కాసరవేణి రాజయ్య– లక్ష్మి దంపతులకు నలుగురు సంతానం కాగా చిన్న కుమారుడైన రవి బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి జెడ్పీ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్న రవి 1991లో సీపీఐ.ఎం.ఎల్ పీపుల్స్ వార్ గ్రూప్లో (మావోయిస్ట్ పార్టీ కి) చెందిన సింగరేణి కార్మిక సమాఖ్య సికాసతో సంభందాలు పెట్టుకున్న రవి దండకారణ్యంకు 33 ఏళ్ల క్రితం వెల్లి పూర్తి కాలపు కార్యకర్తగా పనిచేస్తున్నారు.పార్టీలో ఆర్ఎంపీ వైద్యునిగా పనిచేస్తున్న రవి అనేక హొదాల్లో దండకారణ్యంలో పని పనిచేస్తూ అంచలంచెలుగా డీసీఎం. స్థాయికి ఎదిగారు.

తరువాయి....8లో

సూర్య
www.suryaa.com
గురువారం 02 మే 2024

# ఎన్నికలలో పిఓ, ఏపీఓల పాత్ర ఎంతో కీలకం

### - జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఎన్నికల నిర్వహణలో పిఓ,ఏపిఓ, ఓపిఓల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా



నిర్వహించాలని అన్నారు.ఈవీఎం మెషిన్ లను , మాక్ పోల్, పిఓ డైరీ,7ఏ, 7సి, బుక్ లెట్ సరిగా నింపి ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ మొదలు పెట్టాలని, రాజకీయ పార్టీల పోలింగ్ ఎజెంట్స్ రాకుంటే 15 నిముషాలు వేచిచూసి కచ్చితంగా ఉదయం 5-45 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించాలని,ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలన్నారు. ప్రతి శిక్షణా గదిలో ఎన్నికల మెటీరియల్స్, పోస్టల్ బ్యాలెట్ కవర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శిక్షణ సమయంలో పోలింగ్ సిబ్బంది వాటి పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ,వి ఎఫ్ సి స్థానాలను కమ్యూనికేట్ చేసి తేదీలు , సమయాలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఉద్యోగులు మాత్రమే ఓటరుగా నమోదు చేసుకున్న సంబంధిత ఏఎస్ఎస్, వి ఎఫ్ సి. లలో ఓటు వేయడానికి 3 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు ఉద్యోగులందరికీ వారు ఎంచుకున్న ఎంపిక ప్రకారం ఓటు వేయాలని కోరారు. శిక్షణ సమయంలో పీఓ లు/ ఏ పీఓలు తప్పనిసరిగా పీఓ డైరీ, ఫారం 17సి మొదలైనవాటిని వ్రాయాలని సూచించారు. చివరిలో చిన్న పరీక్షను కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్నికల సిబ్బంది అందరూ ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని ఎన్నికలను సజావుగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో వినోద్ కుమార్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ... తాసిల్దార్ రాజమోహన్

**తలమడుగు,మే01,సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని తాసిల్దార్ రాజమోహన్ కోరారు.. బుధవారం మండలం కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును.. అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులను అందిస్తున్నమన్నారు.. ఇప్పటివరకు మండలంలో 28గ్రామ పంచాయతీలో 85% ఓటర్ స్లిప్పులను అందించడం జరిగిందన్నారు. ఓటర్ స్లిప్పులు అందనివారు.. గ్రామాల్లో గల బిఎల్ఓ లను. రెవెన్యూ సిబ్బందిని. ఇతర ఎన్నికల అధికారులను సంప్రదించాలని కోరారు.ఇందులో బిఎల్వోలు కృష్ణయ్య కాడే చినబాబు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ పట్ల ప్రధాని మోది చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి



**బోథ్ ,మే 01 మేజర్ న్యూస్**

ఎస్సీ వర్గీకరణ పట్ల ఇటీవల ప్రధాన మంత్రి మోది చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మాల సంఘాల ఐక్య పోరాట సమితి అధ్యక్షులు శాంతాపురి రాజేశ్వర్, డిమాండ్ చేశారు. బుధవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని మాల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ఆందోల్ సభలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చేసినటువంటి వాక్యాలను వెనక్కి తీసుకోవాలని కోరారు .తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఐక్యంగా ఉన్నారని అనవసరంగా దళితులను విడదీయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దళిత,బహుజనుల ఐక్యతను దెబ్బతీసే ఏ పార్టీ అయిన రాబోయె ఎన్నికలలో సరైనటువంటి రీతిలో బుద్ధి చెప్తామని అన్నారు. ఈ సమావేశంలో మైల మహేష్ కుమార్,తొగరి రాజశేఖర్,బత్తుల శివప్రసాద్, బొజ్జ రాజేందర్, మైలవంశి, ఇదుళ్ల రాకేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

### - మహనీయులకు నివాళులు అర్పించిన నాయకులు

**వాంకిడి, మే01,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలో బుధవారం మేడే వేడులను భవన నిర్మాణ, హమాలి కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీ౦ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హమాలి కార్మికుల సంఘం బండల అధ్యక్షుడు బి. సునిల్ కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గుండె విమలబాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ రంగాల్లో పని చేసే కార్మికులు తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాటాలు చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసకునేలా అవగాహన కలిగి



ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జబోరె పెంటు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యడు గుర్నులె నారాయణ, వ్యాపార వేత్తలు అవినాష్, అనిల్, అంజద్, నాయకులు బి , ఎస్, ఐ, జిల్లా అధ్యక్షులు అశోక్ మహెూర్, దీపక్ ముండె, గోపినాథ్, దుర్గం శ్యాంరావు, దుర్గ ప్రశాంత్, కార్మిక సంఘం నాయకు లు డి.లాలు, సుధాకర్, నానాజీ, సోమాయ్య, దౌలత్, ఆత్మరాం, సురేష్, ధర్మ, తులసీరాం, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్ అనిత



**మంచిర్యాల టౌన్, మే01,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ ఎస్ అనిత బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇందులో భాగంగా కార్యాలయంలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, మినిస్టర్ స్టాఫ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు,సమయపాలన పాటించాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుండి గాని ఇతర పై అధికారుల కార్యాలయం నుండి వచ్చిన ఈ-మెయిల్స్ కు ఇమిడియెట్ గా స్పందించాలని ఆదేశించారు.లోక్ సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ స్టేషన్లకు కేటాయించిన వైద్య సిబ్బందికి వైద్యాధికారులు శిక్షణ ఇచ్చి కిట్స్ తయారు చేసుకోవాలని ఆదేశించారు.వడదెబ్బ కు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని విభాగాలు సమన్వయంగా పనిచేస్తూ జిల్లాను రాష్ట్రంలో అన్ని టార్గెట్స్ లో ముందు ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర్ రెడ్డి,సూపర్డెంట్ డాక్టర్ ఫయాజ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్,వెంకటేశ్వర జిల్లా మాస్ మీడియా అధికారి,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా మే డే జెండాలు ఆవిష్కరణ

**జైనూర్ మే 01 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ సిర్పూర్ లింగాపూర్ మండలంతోపాటు ఈ మూడు మండలాల సంబంధించిన వివిధ గ్రామాలలో మేడే జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కుటికెల శంకర్ సిడం ధర్ము ఈ సందర్భంగా మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే మార్కెట్ లో ని 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది కార్మికుల ప్రదర్శన పై ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణంగా రహితంగా కాల్పులు జరిపారు. అయినా కార్మికులు వెనక్కి తగ్గలేదు ఆ పోరాటంలో కార్మికులు 8 గంటల పని దినాన్ని సాధించుకున్నారు. ఆ దినాన్ని తలుచుకొని మే 1 న మే డే వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. అంతేగాకుండా రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న నిత్యవసర ధరలను అనుగుణంగా కార్మికుల వేత్తనాలు పెంచడానికి గతంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే దీని ప్రకారం గత డిసెంబర్ నెలలో కాంట్రాక్టు ముగిసిన జనవరి 1 నుండి వారి వేత్తనాలు పెంచాల్సి ఉంది కానీ అది జరగడం లేదు కనీసం జారీ చేసిన జీ.వో.లు అమలు చేసేలా ప్రభుత్వం కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సంబాజీ చాకటి దేవరావు టేకం మారుతి గంగాధర్ లు పాల్గొన్నారు.



# దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్య నారాయణ అన్నారు. ఖానాపూర్ మండలం లోని సత్తనపల్లి గ్రామంలో గుగ్లవాత్ మంగ్య - చంప్లి బాయి, గుగ్లవత్ సీతారాం - ఖనికి లో జ్ఞాపకార్థం చాలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ఖానాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దోనికెని దయానంద్ హాజరై మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన




వారికి శుభాకాంక్షలు తెలిపారు. చెలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రజలు, ప్రయాణీకులు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ , ఎంపిపి మొహిద్, దామెర బక్కన, గుమ్ముల రమేష్, బిర్కురి గంగారెడ్డి, అడేపు దేవన్న, మాలవత్ రమేష్, గుగ్లవత్ ఇస్రం, సిర్ల విజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరమైతేనే తప్ప బయటకు రాకూడదు

### ... జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ మే 01 సూర్య మేజర్ న్యూస్**



రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున చాలా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్పా బయటకు రాకూడదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఎండల తీవ్రత రోజు రోజుకు ఎక్కువ వుతున్నందున జిల్లా ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.రోజు రోజుకీ ఎండలు పెరిగిపోతున్న దృష్ట్యా కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎండ తీవ్రత నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. రోజు మంచి నీరు ఎక్కువగా తీసుకోవాలని, కొబ్బరి నీరు, నిమ్మకాయ నీళ్లు, పంచదార, ఉప్పు కలిపిన నీళ్లు తాగాలని ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, మంచినీళ్ల బాటిల్, తలకు క్యాప్ ధరించాలని, రోజు పండ్ల రసాలు,కొబ్బరి నీళ్లు,మజ్జిగ,రాగిజావా తదితర తీసుకోవడం మంచిదని అన్నారు.ఎండ తీవ్రతకు గురి కాకుండా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

### ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు...

ఆరుబయట పనిచేసేవారు సూర్యరశ్మి నుంచి కాపాడుకొనేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. తరచూ నీళ్ళు తాగుతూ ఉండాలి. బయటకు వెళ్ళేటపుడు వెంట మంచి నీళ్ళు తీసుకెళ్లాలి.వేసవిలో ఎక్కువగా నిమ్మ రసం కొబ్బరి నీళ్ళు వంటివి సేవిస్తూ ఉండాలి. తెలుపు రంగు మరియు లేత వర్ణములు కలిగిన పలుచని కాటన్ వస్త్రాలని దరించాలి. తలకు వేడి తగలకుండా టోపీ పెట్టుకోవాలి లేదా రుమాలు చుట్టుకోవాలి. పలుచని మజ్జిగా, గ్లూకోజ్ నీరు, చిటికెడు ఉప్పు లేదా చెంచా చెక్కెరను ఒక గ్లాసు నీటిలో కలుపుకొని ఇంటిలోనే తయారు చేయబడిన ఓ. ఆర్. యస్ ద్రావణం త్రాగినట్లైతే వడదెబ్బ నుంచి సత్వర ఉపశమనం కలుగుతుంది.వడదెబ్బ తగిలిన వారిని నీడలో , చల్లని ప్రదేశాలలో ఉంచాలి. శరీర ఉష్ణోగ్రత పెరుగుతూ ఉంటుంది కావున సాధారణ ఉష్ణోగ్రత తగ్గేవరకూ తడిగుడ్డతో తుడుస్తూ ఉండాలి. చంటి పిల్లలు, గర్భిణీలు, చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్యంతో ఉన్నవారు వాడగాల్పులకు గురికాకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.వడదెబ్బకు గురి అయినవారు ప్రాథమిక చికిత్స అనంతరం సాధారణ స్థితికి రాకుంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.జిల్లా కలెక్టరేట్‌లలో, ముఖ్యమైన ప్రదేశాలలో టీస్టిపైస్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఎల్ ఇడి వాతావరణ బోర్డులలో సూచించబడు కలర్ కోడ్‌ల ద్వారా జారీ చేయబడు హెచ్చరికలను , తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

### ఎండ తీవ్రంగా ఉన్నపుడు చేయకూడనివి..

ఎండలో తిరగకూడదు. బాగా ముదురుగా ఉండే రంగు దుస్తులు ధరించకూడదు.కాఫీలు,టీలు అధిక వేడిమి సమయంలో సేవించడం మంచిది కాదు.అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలకు వెళ్ళ కూడదు. ఎండ వేడిలో ఎక్కువసేపు పనిచేయకూడదు. మధ్య మధ్యలో చల్లని ప్రదేశంలో సేదతీరుతూ పనిచేయాలి.తగిన జాగ్రత్తలు లేని, నిల్వ చేయబడిన ఆహార పదార్థాలు అధిక వేడివలన తొందరగా చెడిపోతాయి. వాటిని భుజించవద్దు. లేనిచో డయేరియాకు గురి అయ్యే ప్రమాదం ఉంటుంది.ఎండలో పార్క్ చేయబడిన కారులో చిన్న పిల్లలను,వృద్ధులను,ఆరోగ్యం బాగాలేని వారిని ఎక్కువ సేపు ఉంచకూడదు.తలపై రక్షణ (గొడుగు/టోపీ/రుమాలు) లేకుండా ఎక్కువ సేపు ఎండలో ఉండకూడదు. వడదెబ్బ తగిలిన వారిని వేడి నీటిలో తడిపిన గుడ్డతో తుడువకూడదు.వడదెబ్బ తగిలిన వారిని సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లటలో ఆలస్యం చేయకూడదు. ఈ జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు అత్యవసరమైతేనే తప్పా బయటకు రాకూడదని ప్రజలను కోరారు.

# ఇందిరమ్మ కాలనిలో తాగు నీటి ఎద్దడి

### - ఇబ్బందులకు గురవుతున్న కాలని వాసులు

### - దృష్టి సారించాలని కోరుతున్న కాలని వాసులు

**బోథ్ మే 01 సూర్య మేజర్ న్యూస్.**

వేసవి కాలం దృశ్య ప్రతి గ్రామంలో తాగు నీటి చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులు చెబుతుంటే, స్థానిక అధికారులు అవేమీ మాకు పట్టవని వ్యవహరిస్తూ తాగు నీటి సమస్య వచ్చిన దృష్టి సారించకపోవటం మరో ఎత్తు.బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ మండలం ఇందిరమ్మ కాలనిలో మిషన్ భగిరథ నీటి వారం రోజుల నుంచి సరఫరా ఆగిపోవడంతో కాలని వాసులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు. కాలనిలో ఉన్న చేతి పంపులో కూడా నీరు లోతున వెళ్లిపోవడంతో ఎండలో గంటలు,గంటలు నీటి కోసం ఎదురు చూస్తున్నట్లు.కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పలుమార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యను పరిష్కరించడం లేదని కాలనీ వాసులు సహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వేసవి కాలం దృశ్య నీటి సమస్య పై దృష్టి సారించి మిషన్ భగీరథ నీటిని యధావిధిగా కొనసాగించే విధంగా చొరవ తీసుకోవాలని, కాలనీవాసులు కోరుతున్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే

### - కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 మే సూర్య మేజర్ న్యూస్**

భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉండి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పునరుద్ఘాటించారు. ల్లా కేంద్రంలో సిఐటియు అనుబంధ సంఘమైన భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ అధ్యక్షతన నిర్వహించిన మే డే వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కులాలు మతాల పేరుతో ప్రజలను విడగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మికులు సంపద సృష్టికర్తలు కావాలే కానీ, ప్రస్తుతం కార్పొరేట్ పెట్టుబడిదారులు సంపద సృష్టికర్తలుగా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం వెలిగిపోతుందని ప్రగల్భాలు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి లక్ష 70000 కోట్లు కేటాయించాల్సి ఉండగా 80 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. కార్మికుల రక్షణ కోసం తీసుకువచ్చిన 1998 చట్టం కూడా రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇదే సందర్భంలో గుజరాత్ లో పదికి పైగా పెట్టుబడుతారు వేలకోట్ల రూపాయలు మోసం చేశాయన్నారు. కార్మిక చట్టాలు అమలు కావడం లేదని 44 చట్టాలను రద్దు చేసిన నాలుగు కోడ్ లుగా అమలు చేస్తే కార్మికుల కష్టాలు పోతాయని కేంద్ర ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అలా చేస్తే ప్రస్తుతం కార్మికులు ప్రమాదంలో మరణిస్తే 6,30,000 వస్తున్నాయని కోడ్లు అమలు అయితే నాలుగు లక్షలు మాత్రమే వస్తాయని తెలిపారు. కార్మికుల కోసం ప్రస్తుతం 12 రూపాయలు చెల్లించాల్సి ఉందని అదే అమలు అయితే 350 చెల్లించాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ జిల్లా నాయకులు రామ్ చందర్ మండల అధ్యక్షుడు కమలాకర్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ జిల్లా నాయకుడు కృష్ణమాచారి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీకానంద్ కార్తీక్ టిఏజిఎస్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు కోరంగ మాలశ్రీ కోట శ్రీనివాస్ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకులు సమ్మయ్య బాలేష్ శకుంతల వనిత కార్మికులు పాల్గొన్నారు.





# మంచిర్యాలలో ఘనంగా మే డే వేడుకలు



**మంచిర్యాల టౌన్,మే 1,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి.కార్మికులు దినోత్సవ సందర్భంగా కార్మికులు మంచిర్యాల జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వినీత ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుల సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చినట్లైతే తప్పకుండా



తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గం రఘునాథ్ మాట్లాడుతూ కార్మికులకు, కార్మికుల కుటుంబాలకి హక్కుల పట్ల వాళ్ల కష్టసుఖాలలో ఎల్లప్పుడు తోడుగా ఉంటామని,మేడే అనేది 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవ ఫలితంగా అమెరికా యూరప్ దేశాల్లో అనేక పారిశ్రమలు స్థాపించారు. ఆ పరిశ్రమల్లో గాలి,నీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకుండా 15 నుండి 18 గంటలు కార్మికులతో గొడ్డు చాకిరి చేయించుకునేవారు.దీన్ని నిరసిస్తూ 1886వ సంవత్సరం చికాగోలో మే ఒకటవ తేదీన 40 వేల మంది కార్మికుల తో జరిగిన కార్మికుల ప్రదర్శన వివిధ పారిశ్రామిక యాజమాన్యాలు,పోలీసులు కార్మికులపై జరిగిన దాడులు కాల్పుల ఫలితంగా చాలా మంది కార్మికులు అసువులు బాసినారు.ఈ కారణమే మేడే పుట్టుకకి నాంది పలికిందన్నారు.1889-90 సంవత్సరంలో ప్రపంచ దేశాలన్నింటి కూడా ఆనాడు 1886 లో జరిగిన కార్మికుల ప్రదర్శనను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం ఈ పోరాటాలు ప్రాణ తాగాల ఫలితంగా కార్మికులకు ఎనిమిది గంటల పని పెసులుబాటు జరిగినది.ఈ ప్రాణత్యాగాలకి కార్మికుల రక్తాన్ని చిందించిన చారిత్రాత్మక దినంగా ప్రపంచ కార్మికులంతా మేడని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచ కార్మికులకి మేడే చేసిన త్యాగాలు మీ కష్టాన్ని ఎప్పటికీ మరువలేము ప్రపంచంలోని కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల హమాలీ సంఘం అధ్యక్షులు చిట్టవేణి లక్ష్మణ్,బోడకుంట రామ్ చందర్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ఖర్చులను తెలుపాలి

**- జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ ,మే 01 ,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయు ప్రతి అభ్యర్థి ఖచ్చితముగా వారి ఖర్చులకు సంబందించిన అకౌంట్లను భారత ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 77 ప్రకారం ప్రతి అభ్యర్థి తాను చేయబడిన ఎన్నికల వ్యయ ఖాతాలను నిర్ణీత ప్రొఫార్మా పుస్తకంలో పొందుపరచవలెనని,జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుదవారం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషనర్ ద్వారా నియమించబడిన వ్యయ పరిశీలకుల ద్వారా తనిఖీ చేయించాలని , అభ్యర్థి కానీ లేక అతని ద్వారా నియమించబడిన ఏజెంట్ ద్వారా కానీ నిర్దేశించిన పుస్తకములో తమ రోజు వారి ఖర్చులను విధిగా తనిఖీ చేయించాలని సూచించారు. ఈ క్రింది తెలుపబడిన తేదీలలో ఎన్నికల ఖర్చులకు సంబందించిన అకౌంట్ల తనిఖీ చేయుటకు ఎన్నికల వ్యయ పరిశీలకులు నిర్ణయించారని అన్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశము మందిరములో వ్యయ యపరిశీలన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడత తేదీ 02.05.2024 ఉదయం 10.00 గంటల నుండి తనిఖీ పూర్తి అయ్యే వరకు, రెండవ విడత: తేది 06.05.2024 ఉదయం 10.00 గంటల నుండి తనిఖీ పూర్తి అయ్యే వరకు,మూడవ విడత : తేది 10.05.2024 ఉదయం 10.00 గంటల నుండి తనిఖీ పూర్తి అయ్యే వరకు. 01- అదిలాబాద్ (ఎస్. టి. ) పార్లమెంట్ -2024 ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు వ్యక్తి గతంలో కానీ లేదా వారి ద్వారా నియమించబడిన ఎన్నికల ఏజెంట్ల ద్వారా కానీ వారి రోజు వారి ఖర్చులకు సంబందించిన అకౌంట్లను పైన నిర్దేశించిన తేదీలలో, పంపి తమ తమ అకౌంటలను తనిఖీ చేయించగలరని కోరడమైనది. నిర్దేశించిన తేదీలలో హాజరు కానీ యెడల ఐపీసీ సెక్షన్ 171 (1) ప్రకారము ఎఫ్ఐఆర్ సంబందిత కోర్టులో ఫైలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## త్రాగు నీటి సమస్యకు పరిష్కారం

**ఖానాపూర్,01 మే, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలోని బర్కత్ పూర కాలనీ 6వ వార్డులో బోరు మోటార్ మరమ్మతులకు గురై త్రాగునీరు లేక కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు అని స్థానిక కౌన్సిలర్ ఆఫ్రిన బేగం అమానుల్లా ఖాన్ రెండు రోజుల క్రితం ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కి తెలియజేయడంతో బోరు బావిలో నీటి మట్టంను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సత్యం మున్సిపాలిటి కార్యాలయం నుండి నూతన బోరు మోటార్ ను ఏర్పాటు చేయించి త్రాగు నీటిని అందించారు. పట్టణంలోని వార్డులలో ఎక్కడైనా సమస్యలు ఉంటే స్థానిక కౌన్సిలర్లకు లేదా మున్సిపాలిటీ కార్యాలయంలో తెలియజేయాలని చైర్మన్ సత్యం అన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు కాలని వాసులు యూసుఫ్ ఖాన్ , షేక్ హైమద్ , జవిద్, వాహబ్, తురబ్, గమి, సోయాబ్,జియ ఖాదర్, మహమ్మద్ జియా, అజర్, మాజర్, జావిద్, మున్సిపాలిటీ వాటర్ సప్లై సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా138 వ మేడే వేడుకలు

**లక్ష్మణ చాంద: మే 1,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలో వివిధ పార్టీ సంఘాల నాయకులతో బుధవారం 138వ మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగన్వాడి వర్కర్లతోపాటు ఆశా కార్యకర్తలు ఘనంగా



జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బాపట్ల లలిత మాట్లాడుతు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం, పని గంటల తగ్గింపు కోసం పోరాడి సాధించు కున్న రోజు, కార్మికుల త్యాగాలు, రక్త అర్పణ తో పాటు ఆవిర్భవించిన రోజు మే డే అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీమ్ రంగాల కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక వర్గం ఐక్యతను విస్తృతం చేసి బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన షేకు గూడ శ్రీఆంజనేయ యూత్ సభ్యులు



**జైనూర్ మే 01 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలం షేకు గూడ గ్రామంలో ఆత్రం వారి వివాహంలో తల్లిదండ్రులు కోల్పోయిన ఆత్రం విషం రావు వివాహానికి షేకు గూడ శ్రీ ఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో తమ వంతు పెళ్లి కానుకగా వంట సామగ్రి అందించారు. గ్రామానికి ఆదర్శనంగా యూత్ పని చేయడంతో ప్రజలు యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెశ్రం నగేష్ మెశ్రం భీంరావు తుంరం జలపాత్ రావు దేవసావ్ రాజు దేవు రావు మెశ్రం రాజు సుధాకర్ అడా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల దినోత్సవం జరుపుకున్న ఉపాధిహామీ కూలీలు

**ముధోల్,మే01,సూర్య మేజర్ న్యూస్:**

శ్రమదోపిడిని నిరసిస్తూ కార్మికుల శ్రమకు తగ్గ వేతనం లభించాలని పోరాడి సాధించిన విజయ ఫలితమే కార్మికుల దినోత్సవం (మే డే ). బుధవారం మండల కేంద్రంలో ఉపాధిహామీ కూలీలతో పని ప్రదేశం వద్ద ఈజిఎస్ సిబ్బంది మే డే ను జరుపుకున్నారు. మే డే ను పురస్కరించుకొని ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. కార్మికులు ఐక్యతకే నేటి మే డే ఇదే ఐక్యత ప్రతి నిత్యం కొనసాగాలని పలువురు సూచించారు. కార్మికులు (అన్ని రంగాల్లోని)ఐక్యంగా ఉంటూ తమ సమస్యలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ఉంటేనే అది సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సాంకేతిక సహాయకులు యోగేష్, దాస్, శ్రీ లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1మే సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 11 క్రీడలకు సంబంధించిన సమ్మర్ క్రీడా క్యాంపులు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో డీ వై ఎస్ ఓ ఆర్



రమాదేవి ప్రారంభించారు, క్రీడా క్యాంపులు నిర్వహించే వారికి సామాగ్రి కూడా పంపిణీ చేశారు, క్రీడాకారులందరూ వేసవిలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ మధ్య చిన్న పిల్లలు చాలావరకు సెల్ఫోన్ కి అడక్ట్ అవుతున్నారని, వేసవిలో అలాంటి వాటికి కొంతవరకు దూరంగా ఉండటం కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులు మే ఒకటి నుండి 31 వరకు నిర్వహించబడునని వారు తెలిపారు. క్యాంపు నిర్వహించే 11 పదిమంది శిక్షకులకు కొన్ని సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో ఎస్సై సోనియా,గిరిజన క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, అథ్లెటిక్స్ శిక్షకుడు విద్యాసాగర్, పిఈటి గుండం లక్ష్మణ్, క్యాంపు శిక్షకులు శ్రీనివాస్, రవి, రాకేష్, తిరుపతి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

### సిఐటియు ఆధ్వర్యంలో

## ఘనంగా మేడే వేడుకలు

**- సిఐటియు .జిల్లా కార్యదర్శి దుంపల.రంజిత్**

**లక్షెట్టిపేట్,మే01,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ముల్కల్ల గూడెం కాలనిలో 138వ మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శోభా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శిలి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా శ్రామికవర్గ ప్రజలు జరుపుకుంటున్న పండుగలలో మేడే పండుగ విశిష్టమైనదని పేర్కొన్నారు. సామాన్య జీవుల న్యాయ పోరాటానికి ప్రతిబింబంగానే మేడే ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. కష్టజీవులకు న్యాయమైన హక్కులు దక్కాల్సిన చోట.. పెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలంగానే పాలకవర్గాలు చట్టాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మతం పేర సాగుతున్న రాజకీయాలు కార్మిక ఐక్యతను బలహీనపరచలేవని పేర్కొన్నారు. చికాగో అమరవీరులు అందించిన పోరాట స్ఫూర్తితో నేటికాలపు ఉద్యోగులు, కార్మికులు ఉద్యమించి తమ న్యాయమైన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. లిదుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శిలి మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులు ఎర్రజెండా నాయకత్వంలో ఐక్య ఉద్యమాలకు పూనుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లాలో కార్మిక వర్గ పోరాటాలకి సిఐటియు నాయకత్వం వహిస్తున్నదని, వివిధ వర్గాల శ్రమజీవులు సిఐటియుని బలోపేతం చేసి తమ హక్కులను దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను నిలబెట్టే వారికి, ప్రభుత్వ రంగ సంస్థలని కాపాడే వారికే రాబోయే ఎన్నికల్లో కార్మిక సంఘాలు మద్దతునిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు,లక్ష్మి, పోసమ్మ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**మొదటి పేజీ తరువాయి...**

ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యచరణపై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ప్రజల క్యూ నీడలో ఉండే విధంగా చూడాలని, త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, వైద్య సిబ్బంది ప్రతి పోలింగ్ కేంద్రంలో



అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 24 గంటలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాత్రమే తెరువాలని, పోలింగ్ శాతం నివేదికలు సమర్పించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల నిర్వహణ కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ నిర్వహణ కొరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని, నూతన ఓటరు కార్డుల పంపిణీ త్వరగా పూర్తి చేస్తామని, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియతో పాటు ఈ.వి.ఎం.,పోలింగ సిబ్బంది మొదటి,రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్ల వద్ద ఫైర్ అలారం, అగ్నిమాపక నిరోధకాలు, సి.సి. కెమెరాల ద్వారా బందోబస్తు పర్యవేక్షించడం జరిగిందని, కౌంటింగ్ కొరక ప్రత్యేక స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘునపై 2ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేయడం జరిగిందని,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని,ఈ పోలింగ్ కేంద్రాలలో సి.సి.కెమెరా,వెబ్ కాస్టింగ్,సి.ఆర్.పి.ఎఫ్.,పోలీసు భద్రతా దళాలతో పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల నిర్వహణ కొరకు రానున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్, ప్రథమ స్థాయి పరిశీలన కార్యక్రమాలను నిబంధనలకులోబడి చేయడం జరుగుతుందని తెలిపారు. సి-విజిల్,ఫ్లయింగ్,స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్ వీడియో పరిశీలన బృందాలను సమీకృత కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గంలోని జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.) అసెంబ్లీ సెగ్మెంట్లో 227, 003-బెల్లంపల్లి (ఎస్.సి.)లో 227,004-మంచిర్యాలలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు, 85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులకు హెూం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించే విధంగా స్వీప్ యాక్టివిటీస్లో భాగంగా వివిధ పద్దతుల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వివిధ రకాల అనుమతుల కొరకు సువిధ యాప్ ద్వారా వచ్చిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి అనుమతులు జారీ చేయడం జరుగుతుందని, చెకోపోస్టులు, ప్రత్యేక బృందాల తనిఖీలలో నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న నగదును సీజ్చేస్తున్నామని, సరైన ఆధారాలతో జిల్లా గ్రీవెన్స్ సెల్లో సంప్రదించిన వారి ధృవపత్రాలు పరిశీలించి నగదు విడుదలచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్మోతిలాల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారివి. రాములు,ప్రత్యేకఉప పాలనాధికారి(ఎల్.ఎ.,ఆర్&ఆర్)డి.చంద్రకళ ,జిల్లా పంచాయతీ అధికారివెంకటేశ్వర్రావు,ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి టిఎన్టియుసి కార్యాలయములో మేడే జెండా ఆవిష్కరణ



**బెల్లంపల్లి టౌన్, మే డే ఫస్ట్ సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఎస్సీ, ఎల్ యు ఉపాధ్యక్షులు గద్దల నారాయణ మేడే జెండాను ఆవిష్కరించినారు. అనంతరం ఎస్సీ ఎల్ యు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్ చికాగో అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ 138 మే డే అని ప్రసంగిస్తూ కార్మిక సోదరులారా 1886లో అమెరికా నగరం చికాకు పట్టణమునందు ఎనిమిది గంటల పని దినములకై పోరాడి తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న మేడేను, కార్మిక వర్గం దీక్షా దినంగా పాటించాలి కార్మిక వర్గం తిరుగుబాటు చేసింది. పని గంటలను తగ్గించాలని పోరాడింది 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పని దిన్నాన్ని కోరుతూ పారిశ్రామిక యజమానిలకు వ్యతిరేకంగా సమ్మె కు దిగింది. కాల్పులు కేసులు అరెస్టులు నిర్బంధం ఉరిశిక్ష లు జరిగిన ఈ వారి త్యాగాల వలన కార్మిక వర్గం 8 గంటల పని దినాన్ని సాధించుకున్నది. నాటి నుండి నేటి వరకు మే ఒకటవ తేదీని శ్రామిక వర్గం పోరాట దినంగా మేడే స్ఫూర్తి నీ అంతర్జాతీయంగా పాటిస్తున్నారు, పోరాడి అమరులైన చికాగో కార్మికులకు సింగరేణి కాలేజెస్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి కార్మిక సంఘం నివాళులు అర్పిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కార్మికుల జీవన ప్రమాణాన్ని పెంచవలసిన ప్రభుత్వం పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ వేగవంతం చేస్తు బడా పెత్తందారులైన అదాని అంబానీ టాటా బిర్లాలకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పజెప్పుతున్నది. మరో పక్క జాతీయవాద ముసుగులో మతోన్మాద పాసిస్తూ దాడుల కు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై కార్మిక కర్షకుల సంక్షేమం దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతుంది. కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలకు తిప్పి కొట్టా లి రాష్ట్రంలో కార్మికులు ప్రజలు రైతులు ఇతర వర్గాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయవలసిందిగా టిఎన్టియుసి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కార్మిక వర్గానికి పిలుపునిస్తుంది. ఈ మేడే కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేవర్ యూనియన్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి పి మణిరామ్ సింగ్ ఉపాధ్యక్షులు గద్దల నారాయణ జిల్లా అధ్యక్షులు జీవరత్నం రాష్ట్ర టిఎన్టియుసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొల్లు మల్లయ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఎండి హసన్ కొత్తూరి నారాయణ వాసాల సాగర్ సిహెచ్ రమేష్ పాండే కొంతం యాదగిరి గైని తిరుపతి పెండ్యాల శ్రీనివాస్ కాస్తరుల వెంకటేష్ ఏ శంకరయ్య జె కర్ణాకర్ నామగుని గంగాధర్ గౌడ్ పుల్లూరి పోశం తదితర నాయకులు పాల్గొన్నారు.

## 15 లీటర్ల గుడుంబా స్వాధీనం



**సారంగాపూర్ మే 1 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ ప్రభుత్వం నిషేధించిన గుడుంబా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై చంద్రమోహన్ హెచ్చరించారు. సారంగాపూర్ మండలంలోని లక్ష్మీ నగర్ తండాలో బుధవారం పోలీసులు దాడులు చేపట్టారు. గ్రామానికి చెందిన జాదవ్ మోతిబాయి అనే మహిళా వద్ద 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, 120 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో 138వ మే డే కార్మికుల దినోత్సవం వేడుకలు



**రామకృష్ణాపూర్, మే 01, సూర్య మేజర్ న్యూస్.**

138వ మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ లో ఏఐటియుసి సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ ఆధ్వర్యంలో ఆర్కె పి ఏఐటీయూసీ బ్రాంచ్ ఆఫీస్, సి హెచ్పి, ఆర్కే ఓ సి, సివిల్ కార్యాలయం, మహాలక్ష్మి ఓ బీ లలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వేజ్ బోర్డ్ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య అలాగే రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రెటరీ ఆంజనేయులు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య ఆర్కె పి సి హెచ్పి ఫిట్ సెక్రెటరీ హరి రామకృష్ణ సిహెచ్పి ఫిట్ కమిటీ సభ్యులు ఆర్కే ఓ సీ ఫిట్ కమిటీ సభ్యులు సివిల్ ఫిట్ కమిటీ సభ్యులు ఆర్కే ఓ సి మహాలక్ష్మి కాంట్రాక్టు వర్కర్స్ మొదలగు వారు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సిహెచ్పీ లో సీతారామయ్య పతాక ఆవిష్కరణ చేసి మే డే స్ఫూర్తితో కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు, సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ మాట్లాడుతూ.. కార్మికులందరూ మే డే స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం 44 కోడ్ లను నాలుగు కోడ్ లుగా మారుస్తానని బొగ్గుగనుల ప్రైవేటీకరణ చేస్తుందని కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిహెచ్పీ కార్మికులు ఆర్కే ఓసి కార్మికులు సివిల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుంచి కింద పడి వ్యక్తి మృతి

**ఖానాపూర్ రూరల్ మే 1,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో బాదం కుర్తి గ్రామానికి చెందిన కంటి శంకర్ అనే వ్యక్తి బుధవారం ఉదయం తాటి ముంజలు తెంపడానికి వెళ్లిన తాటి చెట్టు ఎక్కడాని కుటుంబ సభ్యులు తెలిపారు.అయితే తాటి ముంజలు కోసే క్రమంలో తాటి చెట్టు పై నుంచి కింద పడి శంకర అక్కడికి అక్కడే మృతి చెందాడు. కంటి శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడుగా ఉన్నారు. ఆయన మృతితో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని గ్రామస్తులు తెలిపారు.

## తోషం నర్సరీని పరిశీలించిన కమిషనర్ అనితా రామచంద్రన్

**గుడిహత్నూర్,మే1 మేజర్ సూర్య న్యూస్,**

మండలంలోని తోషం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ,జాతీయ ఉపాధి హామీ పథకం సంయుక్తంగా ఏర్పాటు చేసిన నర్సరీని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితా



రామచంద్రన్ బుధవారం పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా ఉట్నూర్ వెళ్తున్న కమిషనర్ జిల్లా అధికారులతో కలిసి నర్సరీని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను,వాటి సంరక్షణకై తీసుకుంటున్న చర్యల గురించి పంచాయతీ కార్యదర్శి లావణ్యను అడిగి తెలుసుకున్నారు.నర్సరీ నిర్వహణ తీరు పట్లఆమెసంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఆమె ఇప్పటివరకు ఎంత మేర ఎరువుల తయారీ చేశారని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా విధులను నిబద్ధంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట పంచాయతీరాజ్ సంయుక్తన కార్యదర్శి నర్సింలు, డిఎస్పిఓ ఫణిందర్,డిఆర్డిఎ పిడి సాయన్న,ఎంపీడీవో అబ్దుల్ హై,ఎంపీఓ సుధీర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి లావణ్యతదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 02 మే 2024

# ఓటింగ్ శాతం పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్




**ఆసిఫాబాద్ ప్రతినిధి 1మే సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా ఆయా జిల్లాల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్, ఎన్నికల విభాగం అధికారులతో ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ శాతం పెంపుదలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణలో ఇలాంటి పొరపాట్లు తావు లేకుండా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఈనెల 13న జరగనున్న పోలింగ్ రోజున పూర్తిస్థాయి లో ఓటింగ్ జరిగేలా ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు ప్రత్యేక బృందాలను నియామకం, పోలింగ్ ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ఓటర్ స్లిప్పుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు వేసవి దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు సమకూర్చడం, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, తీసుకోవలసిన చర్యలు, ఎన్నికల సంబంధిత నివేదికల సమర్పణ తదితర ప్రతి అంశాన్ని భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఎన్నికల విభాగం అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 001-ఆదిలాబాద్ (ఎస్. టి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్. టి.) అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున పూర్తిస్థాయిలో ఓటింగ్ శాతం నమోదు అయ్యే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 2 నియోజకవర్గాల్లోని ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ 70 శాతం పూర్తి చేయడం జరిగిందని, 3 రోజులలో పూర్తి స్థాయిలో పంపిణీ చేస్తామని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమస్యాత్మక, షాడో పోలింగ్ కేంద్రాల లోపల, బయట ప్రదేశాలలో వెబ్ కాస్టింగ్ కొరకు సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ఉద్యోగులకు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రెవెన్యూ కార్యాలయాలలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలిపారు. 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగ ఓటర్లకు హోం ఓటింగ్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 61 షాడో పోలింగ్ కేంద్రాలలో వైర్లెస్ సెట్ ద్వారా సమాచారం పంపుటపై పంచాయతీ కార్యదర్శులు, అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.



ర్యాండమైజేషన్ ప్రకారం మైక్రో పరిశీలకుల నియామకం, ఈ.వి.ఎం. ల కమిషనింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకున్నామని, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేలెయన్స్ , వీడియో పరిశీలన బృందాలు ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని, సి-విజిల్ ద్వారా అధిక దరఖాస్తులను నిబంధనల మేరకు 100 నిమిషాలలో పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల 2వ విడత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశము నిర్వహించి ఎన్నికల నిర్వహణలో అధికారుల సమన్వయంతో చేపట్టవలసిన చర్యలపై సమీక్షించడం జరుగుతుందని, ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలను రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు మధుకర్, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్ , ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో

# ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి మే 1 సూర్య మేజర్ న్యూస్**

వేసవికాలం అయినందున అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు, వడదెబ్బకు గురైన వారు పాటించవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వడదెబ్బ బాధితులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం ఈ నెల 6వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్నం సమయంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపారు. వడదెబ్బ నుండి రక్షించుకునేందుకు సరిపడా నీటిని త్రాగాలని, సూర్యరశ్మీ నేరుగా పడకుండా గొడుగులు, టోపీలు, కళ్ళజోళ్ళు ధరించాలని, నీటి శాతం అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలని, ఎండ తీవ్రత అధికంగా కలిగిన మధ్యాహ్నం 12 గం?ల నుండి సాయంత్రం 3 గం.ల మధ్య నీడ ప్రదేశాలలో ఉండాలని, ఎండలో పని చేయడం, ఆటలు ఆడటం, ఎండలో నిలిపి ఉంచిన వాహనాలలో ఉండటం, మద్యం, టీ కాఫీ, చల్లని పానీయాలు ఇతర హాని కలిగించే (ద్రవ, ఘన పదార్థాలు) తీసుకోవడం, చెప్పులు లేకుండా బయట నడవటం వంటివి చేయకూడదని ప్రజలందరికీ తెలిసేలా వివరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన పరిధిలోని గ్రామాలలో వడదెబ్బపై అవగాహన కల్పించడం బాధ్యతగా తీసుకోవాలని, దాహం వేసినా, వేయకపోయినా సమయానుసారంగా నీటిని త్రాగాలని, పనికి వెళ్ళినప్పుడు, ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా నీటిని వెంట తీసుకువెళ్ళాలని, సన్నని, వదులుగా ఉండే దుస్తులు ధరించాలని, ఉష్ణోగ్రత తక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళలలో పనులు చేసుకోవాలని, గర్భిణులు, వయోవృద్ధులు, చిన్నపిల్లలు ఎండలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధిక మాంసకృత్తులు కలిగిన, నిల్వ ఉన్న ఆహారాన్ని తీసుకోకూడదని తెలిపారు. వడదెబ్బను నియంత్రించడంలో ఓ. ఆర్.ఎస్. ప్రముఖ పాత్ర పోషిస్తుందని, వడదెబ్బ బాధితులకు ఓ. ఆర్.ఎస్. వెంటనే అందించాలని, ఆశా కార్యకర్తల వద్ద ఉన్న ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లను వినియోగించుకోవాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో లేని పక్షంలో 1 లీటర్ నీటిలో 1 చెంచా ఉప్పు, 2 చెంచాల చక్కెర కలిపిన ద్రావణాన్ని త్రాగించాలని, అందుబాటులో ఉన్నట్లయితే కొబ్బరిబొండాలు త్రాగించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలు కలిగిన బాధితులను నీడ ఉన్న చల్లని ప్రదేశానికి వెంటనే తరలించాలని, బాధితుడి చుట్టు గుంపులుగా ఉండకుండా గాలి ఆడేలా చూడాలని, తడిగుడ్డతో శరీరమంతా తుడవాలని, 108 అంబులెన్స్ ద్వారా బాధితుడిని సమీప ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ప్రతి ఆశా కార్యకర్త వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య-ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టే పనుల ప్రదేశాలలో ఉపాధి కూలీలకు నీడ, త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్., మెడికల్ కిట్లు ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

## మండలంలో ఘనంగా మే డే వేడుకలు



**బోథ్, మే 1, సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని వేరు వేరు ప్రాంతంలో మంగళవారం మే డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో బీడీ కార్మికురాలు కవిత జెండా ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక నాయకులు బి.గోవర్ధన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం,వారి జీవిత ప్రమాణాలు మెరుగుపరచడం కోసం నేటికీ పోరాటాలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాలు కార్మికులను భౌతికంగా వాడుకుంటున్నారు తప్ప మనుషులుగా గుర్తించడం లేదని కార్మికుల కనీస వేతనం, మెరుగైన జీవన ప్రమాణాలు, వైద్య సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోవర్ధన్,సిరిపురం దాస్, భోజన్న,ఎల్ నరేష్ మున్సిఫ్,మహేష్,ప్రసాద్, ఆశన్న బీడీ కార్మికులు మల్లవ్వ, లలిత తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**ముధోల్,మే01,సూర్య మేజర్ న్యూస్ :**

వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.సందర్శనలో భాగంగా భైంసా ఏఎస్పీ కాంతి లాల్ పాటిల్ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం





రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పోలీసుల పాత్ర ముఖ్యమైందన్నారు.ఎలాంటి లోటుపాట్లు కాకుండా పూర్తి భద్రతతో స్వేచ్ఛా వాతావరణం లో ఎన్నికలు జరిగేలా తాము ప్రణాళికతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. కోడ్ అమలులో వచ్చిన నాటి నుండి పోలీసులు ప్రతి చెక్ పోస్టు వద్ద నిత్యం గస్తీ చేపడుతూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు.తనిఖీలో భాగంగా ఇప్పటివరకు 2 కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పోలీసులు 24 గంటల పాటు ప్రజలకు సేవలాందించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.నేర నియంత్రణకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ముధోల్ సిఐ మల్లేష్,భైంసా టౌన్ సిఐ రాజారెడ్డి, స్థానిక ఎస్సై సాయికిరణ్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత పట్ల జాగ్రత్తలు పాటించాలి

### - ముధోల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ దుర్గాప్రసాద్

**ముధోల్,మే 1 సూర్య మేజర్ న్యూస్:**



రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. ఎండ తీవ్రత పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ముధోల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండ దాదాపు 42 డిగ్రీలకు చేరిందని పేర్కొన్నారు. ఇంత వేడీతో వడ దెబ్బలు వచ్చే అవకాశాలు చాలా ఉంటాయని తెలిపారు. వడదెబ్బకు గురి కావడం కంటే అది రాకుండా జాగ్రత్తలు పాటించడం ఉత్తమమని వెల్లడించారు.ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే బయట వెళ్లే పనులు పెట్టుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం పూట బయటకు వెళ్ళకూడదన్నారు.బయట తిరిగే వారు తల , చెవులు, ముక్కు కు వేడి గాలి తగలకుండా నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా నీరు అధికంగా తాగాలని తెలిపారు. బయట నుండి ఎండలో రాగానే అతి చల్లని నీరు కూడా తాగొద్దని కాసేపు విశ్రాంతి తీసుకుని అవకాశం ఉంటే నీటితో తలపై నుండి స్నానం చేసి తరువాత మంచి నీరు తాగడం మంచిదని వివరించారు. ఎండాకాలం లో పెళ్లి వేడుకలు ఉండడం వాటిలో ఇచ్చే భోజనాల్లో అధిక నూనె వంటలు తాత్కాలికంగా మాత్రమే తిని పెరుగు, మజ్జిగ వంటి చల్లటి పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలను వారి పోషకులు ఎంత జాగ్రత్తగా ఉంచుకుంటే అంత మంచిదన్నారు.

## తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలి అవగాహన కల్పిస్తున్న హెచ్ఐవో రవిదాస్

**వాంకిడి, మే 1,సూర్య మేజర్ న్యూస్,**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పంపిణీ చేసే టీకాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర్ రవిదాస్ సూచించారు. బుధవారం మండలంలోని ఇందాని గ్రామంలో టీకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీకాల వల్ల కలిగే ప్రయోజనలు వివరించారు. అలాగే



తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున వడ దెబ్బ తగలకుండా ఉండేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, వడ దెబ్బకు గురైతే చేయాల్సిన ప్రధమ చికిత్స విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కాంత, ఎమ్ఎల్ హెచ్ పీ సుచరిత, ఆశలు గంగుబాయి, కమల పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కడెం,మే 1, సూర్య మేజర్ న్యూస్ :**



రోడ్డు ప్రమాదంలో కడెం మండలనికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం రోజున తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కడెం మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన ముంజ రాహుల్ (22) సంవత్సరాల వయసు గల యువకుడు బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో మార్గం మధ్యలోని సదాశివ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రాహుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. రాహుల్ నడుపుతున్న వాహనానికి వెనుక నుండి గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. రాహుల్ మృతితో గ్రామంలో ఒక్కసారిగా విశాదచయలు అలుముకున్నాయి.

## ఘనంగా 138వ మే డే వేడుకలు

**కడెం,మే 1, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల కేంద్రముతో పాటు మండలలలోని పలు గ్రామాల్లో బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆద్వర్యంలో కార్మిక జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ 138వ వేడుకలు ఘనంగ జరుపుకోవడం జరుగిందన్నారు,కార్మికుల పోరాటాల ఫలితంగ 8 గంటల పని దినాన్ని సాధించుకున్న తరణంలో కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చేస్తూ 4 కోడ్లుగ కుదించడం సరికాదని మండిపడ్డారు. కార్మికుల హక్కులను మోడీ ప్రభుత్వం కాలరస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్ల కోశాధికారి దుర్గం లింగన్న,నాయకులు చిన్న రాజన్న,రాజేశ్వర్,సత్తన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, మే 1, సూర్య మేజర్ న్యూస్:**

138వ మేడే ను మంచిర్యాల జిల్లాలోని తాండూర్ ఐబి మండల కేంద్రం భగత్ సింగ్ భవన్ ముందు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కోండు బానేష్, మాట్లాడుతూ నాడు చికాగో ఎగిరిన పోరు జెండా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులను ఉత్తేజపరిచి పోరాటంలోకి మరింత ముందుకు నడిపించింది. 1886 కు ముందు ప్రపంచ వ్యాప్తంగా 18 గంటలు 16 గంటలు పని విధానాలు అమల్లో ఉండేవి యజమానులు కార్మికుల శ్రమలు దోచుకునేవారు, ఈ దోపిడీ విధానం పోవాలంటూ ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు మొదలుపెట్టారు, అమెరికా దేశంలో షికాగో నగరంలోని గడియలలో కారా?నాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం కావాలంటూ ధర్నా మొదలుపెట్టారు, ఈ నేపథ్యంలో అక్కడి యజమానులు భూస్వాములు కలసి కార్మికులను పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారికి పట్టణ పెట్టుకున్నారు, వందలాదిమంది కార్మికులను అక్కడి భూస్వాములు చంపివేశారు, ఆ రక్తపు మడుగులోంచి కార్మికులు ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగరవేశారు, ఆనాటి నుంచి మే 1ని ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నారు. అనేక మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి శ్రమ దోపిడి పై విజయం సాధించారు. 1886 మే1 నుంచి ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చింది మే డే రోజ్ అంటేనే కార్మికుల పండుగ అన్ని వర్గాల కార్మికులు ఎంతో ఆనందంగా సంతోషంగా మేడే ఉత్సవాలను జరుపుకుంటారు. కార్మిక ఉద్యమంలో కార్మికుల హక్కులను నెరవేర్చే క్రమంలో ప్రాణాలను కోల్పోయిన వీరులను కలుసుకొని వారి జ్ఞాపకాలను పంచుకొంటూ మేడే విశిష్టతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బయ్య మొగిలి గోలేటి బ్రాంచి ఏఐటియుసి ఉపాధ్యక్షులు, పట్టి శంకర్ మాదారం టౌన్ సిపిఐ కార్యదర్శి,వాసాల నాగరాజు మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామ సిపిఐ కార్యదర్శి, ఇందారపు రాజేష్ తాండూర్ సిపిఐ గ్రామ కార్యదర్శి, కొడిపాక భాస్కర్ అచ్చులాపూర్ సిపిఐ గ్రామ కార్యదర్శి, మలిశెట్టి సత్యనారాయణ మాదారం టౌన్ సహాయ కార్యదర్శి, పెటే టి కృష్ణమోహన్, సముద్రాల ఆనంద్, కరవేణ కల, పుప్పాల అంజయ్య, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు రాలుతున్న ప్రాణాలు

**బోథ్, మే 1,సూర్య మేజర్ న్యూస్**

ఎండ తీవ్రతకు గడిచిన రెండు రోజులలో పదుల సంఖ్యలో అస్వస్థతకు గురికాగా, ఇద్దరు చనిపోయారు.వడదెబ్బతో ఉపాధి హామీ కూలీ మృతి చెందిన ఘటన బోథ్ మండలంలోని పరుపులపల్లె గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.పరుపులపల్లె గ్రామానికి చెందిన ఆత్రం జంగు వయసు 46, ఉదయం ఉపాధి హామీ కూలీ పనికి వెళ్లి వచ్చిన వెంటనే ఇంటి వద్ద స్పృహ తప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూసేటప్పటికె మృతిచేందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద దీనసరి కూలి గా పనిచేసే పాండు 75 వడదెబ్బ తొ



మృతి చెందిన ఘటన ఆలస్యం గా వెలుగుచుసింది.ఎండ తీవ్రత పెరుగు తున్న తరుణంలో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు,వృద్దులు బయట తిరగ వద్దని, ఒకవేళ బయట తిరగవలసిన పరిస్థితి లో నీళ్లు ఎక్కువ తాగుతూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వడ దెబ్బ తగిలిన లక్షణాలు ఎవరికైనా కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించంలి,అని డాక్టర్ మితులేష్ తెలపడం జరిగింది.

సూర్య www.suryaa.com



## రెండవ విడత ఎన్నికల అవగాహన శిక్షణ సదస్సు కార్యక్రమము

**- ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**నిర్మల్ మే 1, సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల విధులపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు బుధవారం నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు రెండవ విడత ఎన్నికల అవగాహన శిక్షణ సదస్సు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, ఎన్నికలకు ఒక రోజు ముందే సమయానికి ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రదేశాలకు చేరుకొని సంబంధిత సామాగ్రిని తీసుకొని సూర్యాస్తమయం లోపు తమకు కేటాయించిన ఎన్నికల కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజు ఉదయం 5:30 కు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో 50 ఓట్లకు మాక్ పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహించిన తర్వాత సి ఆర్ సీ ప్రక్రియ చేయాలని తెలిపారు. మాక్ పోలింగ్ లో నమోదైన వీవీ ప్యాట్ స్లిప్పులను సంబంధిత కవర్లలో భద్రపరచాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతానికి సంబంధించిన వివరాలను వారి వారి సెక్టార్ ఆఫీసర్లకు అందజేయాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన 17 సి ఫారం, పి ఓ డైరీ, తదితర రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈవీఎంల పనితీరును పరిశీలించి వాటిలో ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే పై అధికారుల ఆదేశానుసారం మాత్రమే ఈవీఎం సెట్లను మార్చాలని తెలిపారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలలో ఈవీఎం యంత్రాలను అందించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా కూడా మాస్టర్ ట్రైనర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో 100% వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. అనంతరం పలువురు మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, ఆర్డీఓ రత్నకళ్యాణి, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఆఫీస్ వద్ద మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే గడ్డం వివేక్

**రామకృష్ణాపూర్, మే 01, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూర్ నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ ఐఎన్టియుసి ఆఫీస్ వద్ద మే డే సందర్భంగా జెండా



ఆవిష్కరించి రిటైర్డ్ కార్మికులకు సన్మానం చేసిన చెన్నూర్ శాసన సభ్యులు డా వివేక్ వెంకటస్వామి అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీ 12 వ వార్డ్ బీఆర్ఎస్ కౌన్సిలర్ బొద్దుల రమ్య ప్రేమ్ సాగర్, ఏఐటీయూసీ నాయకులు బత్తుల రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వివేక్ వెంకటస్వామి, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, అధికార ప్రతినిధి ఓద్నాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, తేజావత్ రాంబాబు, వివిధ వార్డ్ కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్మిక నాయకులు మహిళ నాయకు రాళ్ళు పాల్గొన్నారు.

## విద్యార్థులను.. సన్మానించిన ప్రధానోపాధ్యాయురాలు యశోదర

**- అత్యధిక జిపిఎస్ సాధించి . మండల్ టాపర్ నిలవడమే చాలా సంతోషం**



**లక్షెటి పేట,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జెండా వెంకటాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోదర పేర్కొన్నారు. మండలంలోని జిల్లా పరిషత్తు పాఠశాల జెండా వెంకటాపూర్ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించగా, ఆ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 100% రిజల్ట్ తీసుకోవడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. అత్యధిక జీపిఎస్ సాధించి మండల టాపర్ గా నిలవడం చాలా సంతోషం వ్యక్త పరిచారు. జెండా వెంకటాపూర్ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముగిసిన కాసరవేణ రవి 33 ఏళ్ల విప్లవ ప్రస్థానం

మొదటి పేజీ తరువాయి..

33 ఏళ్ల క్రితం అడవి బాట పట్టిన రవి ఇప్పటికీ ఇంటి ముఖం చూడలేదు. నాటి సీకాస డీసీఎం గెల్లి రాజలింగు అలియాస్ సురేష్, ఎస్ఎస్,తో కలిసి బెల్లంపల్లి కోల్ బెల్ట్ ప్రాంతంలో సీకాసలో చురుకుగా పనిచేస్తూ అనేక కార్మిక సమస్యలపై నాడు కార్మికులను కూడగట్టి ఉద్యమించారు. చిరుప్రాయంలోనే విప్లబాట పట్టారు. సింగరేణి కోల్బెల్ట్లో మోస్ట్ వాంటెడ్ లీస్ట్లో ఉన్న రవి అనేక ఎన్కౌంటర్ల నుండి చాకచక్యంగా తప్పించుకున్నాడు. కాగా రవి తల్లిదండ్రులు గతంలోనే మృతి చెందగా నేడు అతని సోదరులు తిరుపతి,వెంకటేష్,అక్క అహల్యలు బెల్లంపల్లిలో లేరు. రవిని పట్టివ్వాలని పోలీసులు చేసిన వేధింపులు తట్టు కోలేక వీరు కొద్ది సంవత్సరాల క్రితం బతుకు దెరువు కోసం తమ స్వగ్రామం సిద్దిపేట జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర స్వగ్రామంలో ఉంటున్నారు. రవి భౌతిక కాయాన్ని వంగర గ్రామానికి తీసుకు వచ్చేందుకు అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

**బెల్లంపల్లికి చెందిన వారు ఇక మిగిలింది నలుగురే**

**- నాడు కటకం సుదర్శన్ నేడు కాసర వేణి రవి.**



కాసర వేణి రవి( ఫైల్ ఫోటో )

సీపీఐ మావోయిస్ట్ పార్టీ పురిటిగడ్డగా పేరుగాంచిన బెల్లంపల్లి పట్టణం నేడు ఎన్ కౌంటర్ ఘటనల్లో తమ బిడ్డలను ఒక్కొక్కరిని కోల్పోతోంది. ఎక్కడ ఎన్కౌంటర్లు జరిగినా బెల్లంపల్లి తల్లి తమ బిడ్డలేవరైనా ఉన్నారా? అనుకొని భీతిల్లుతూ వస్తోంది. ఒకరు కాదు ఇద్దరు కాదు రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన వివిధ ఎన్కౌంటర్లలో దాదాపు 55 మంది బిడ్డలను బెల్లంపల్లి తల్లి కోల్పోయి నేడు కన్నీరు పెడుతోంది.నాటి పీపుల్స్ వార్ గ్రూప్ నుంచి నేటి మావోయిస్ట్ వరకు ఆపార్టీలో వివిధ హోదాల్లో పని చేసిన వారిలో ఇప్పటి వరకు దాదాపు 55 మంది పిల్లలను బెల్లంపల్లి తల్లి వివిధ ఎన్కౌంటర్లలో కోల్పోవడం పట్ల బెల్లంపల్లి తల్లి మదన పడుతోంది. గత ఏడాది జులై చివరి నెలలో మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ మిలటరీ కమీషన్ ముఖ్య నాయకుడు, పోలిట్ బ్యూరో సభ్యుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ 45 ఏళ్ల పాటు పని చేసి తీవ్ర అనారోగ్యంతో దండకారణ్యంలో అసువులు బాసారు. 33 ఏళ్ల పాటు మావోయిస్ట్ పార్టీ ఉద్యమంలో పని చేస్తూ అబూజ్ మడ్లో జరిగిన ఎన్ కౌంటర్ కాసర వేణి రవి మృతి చెందటం చర్చ నీయమాంగా మారింది. ఇప్పటివరకు ముందు తరంకు చెందిన పీపుల్స్ వార్,మావోయిస్ట్ పార్టీకి చెందిన ఆదినాయకులు, అగ్ర నేతలు గజ్జెల గంగారాం, పెద్ది శంకర్, కటకం సుదర్శన్, గజ్జెల సరోజనలు విప్లవోద్యమంలో నేల రాలిపోయారు. కాగా నేడు దండకారణ్యంలో బెల్లంపల్లికి చెందిన వారు దాదాపు నలుగురు ఉన్నట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి.సజీవంగా ఉన్న వారిలో మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ మహిళా నేత సళాకుల సరోజన,సీనియర్ నాయకులు జాడి వెంకటి,ఆవుల బాలమల్లు అలియాస్ పుష్ప, ఆరెపల్లి కృష్ణలు పార్టీలో వివిధ హోదాల్లో ఇంకా పని చేస్తున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి మే 1, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, టెంటు వంటి సౌకర్యాలు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. వరి కొనుగోలుకు సంబంధించిన వివరాలను కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సరిపడా ధాన్యపు సంచుల్ని, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గల తూకపు యంత్రం, తేమ యంత్రాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లేష్, అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

